

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 372 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 21 మార్చి 2025 | వెల : 4/-



# కేడర్‌లో ఉత్సాహం



- కేంద్ర పెద్దలతో తెలంగాణ బీజేపీ నేతల సమావేశం.. టార్గెట్ ఏంటంటే..
- కష్టపడితే తెలంగాణలో అధికారం సాధించవచ్చు
- స్థానిక ఎన్నికల్లో విజయం కోసం పాటించాల్సిన వ్యూహాలపై చర్చలు
- వరుస విజయాలు సాధిస్తుండడంతో బీజేపీ కేడర్ పూర్తి జోష్‌లో ఉంది
- ఇదే స్ఫూర్తితో పని చేస్తే తెలంగాణలో అధికారం కూడా సొంతమవుతుందనే భావనతో కేడర్ ఉత్సాహంగా..

హైదరాబాద్

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని విజయాలు అందుకున్న బీజేపీ రాష్ట్ర నేతలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ముందుగా నడ్డాతో అరగంట పాటు తెలంగాణ బీజేపీ నేతలు సమావేశమయ్యారు. తెలంగాణలో మంచి ఫలితాలు సాధించిన నేతలను నడ్డా అభినందించారు. ఇలాగే కష్టపడితే తెలంగాణలో అధికారం సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పార్లమెంట్ భవనంలో అమిత్‌షాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, నాయకులు కలిశారు ఇటీవల తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరఫున విజయం సాధించిన మల్క కొమురయ్య, అంజిరెడ్డిని అమిత్ షా అభినందించారు. స్థానిక ఎన్నికల్లో విజయం కోసం పాటించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన సర్వే గురించి కూడా అమిత్ షా మాట్లాడారు. మనం బీసీ రిజర్వేషన్ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాలని టీ-బీజేపీ నేతలకు అమిత్ షా సూచించారు. కష్టపడి పని చేసి రాబోయే ఎన్నికల్లో అధికారం సాధించాలని సూచించారు. వరుస విజయాలు సాధిస్తుండడంతో బీజేపీ కేడర్ పూర్తి జోష్‌లో ఉంది. ఇదే స్ఫూర్తితో పని చేస్తే తెలంగాణలో అధికారం కూడా సొంతమవుతుందనే భావనతో కేడర్ ఉత్సాహంగా పని చేస్తోంది. ఈ ఉత్సాహానికి తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు మరింత జోష్‌ను ఇచ్చాయి. కరీంనగర్‌లో వచ్చిన - మిగతా3లో

# అదంతా దుష్ప్రచారం



- నా మీద ప్రజలకు కోపమా?
- కొలువుల పండగ కార్యక్రమంలో సీఎం రేవంత్
- గత పాలకులు పదేళ్లుగా ఈ నియామకాలు చేపట్టలేదు
- కానీ తమ ప్రభుత్వం కారుణ్య నియామకాల్ని చేపట్టింది
- నామీద వ్యతిరేకత వచ్చిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.
- ముఖ్యమంత్రి పదవి కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే ఆనందం కలిగింది: రేవంత్ రెడ్డి
- మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదన్న రేవంత్ రెడ్డి
- నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని వ్యాఖ్య

హైదరాబాద్

నా మీద వ్యతిరేకత వచ్చిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి చేసినందుకే నాపై ప్రజలు కోపంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో కొలువుల పండగ కార్యక్రమం నిర్వహించింది. పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖలో కార్యుణ నియామకాల్ని చేపట్టింది. ఎంపికైన 922 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించింది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. గత పాలకులు పదేళ్లుగా ఈ నియామకాలు చేపట్టలేదు. కానీ తమ ప్రభుత్వం కారుణ్య నియామకాల్ని చేపట్టింది. నామీద వ్యతిరేకత వచ్చిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు నాపై కోపంగా ఎందుకు ఉంటారు? మహిళలకు ఉచిత బస్సు కల్పించినందుకా? నాపై కోపం..? ఉద్యోగాలు ఇచ్చినందుకా - మిగతా3లో



# మావోలకు గట్టి ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి
- మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు
- ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాల స్వాధీనం

## ప్రపంచ పర్యాటకులను

# ఆకర్షించేలా..

- తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేలా మిస్ వరల్డ్ పోటీలు
- మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారు
- తెలంగాణ గురించి ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇది మంచి అవకాశం
- ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారు
- మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్

హైదరాబాద్ వేదికగా 72వ అంతర్జాతీయ మిస్ వరల్డ్ పోటీలు జరుగనున్నాయి. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు సంబంధించిన అందాల భామలు పాల్గొననున్నారు. ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీజీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ - మిగతా3లో




## ఎయిర్ లైన్స్‌లో

# ఇండిగో హవా

- 5 లక్షల చేరువలో ఎయిర్ ట్రాఫిక్
- మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి.
- చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి
- సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు

## ప్రతి తెలంగాణ బిడ్డకు

# గుండె ధైర్యం ఈ గులాబీ జెండానే

- శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్
- వానపాములు కూడా నాగుపాముల్లా బుస కొడుతున్నాయి.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు
- అసూయ, ద్వేషం, ఆశ.. పార్టీ ఓటమిపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- ఏపీ కలిపి చూస్తే మన చరిత్ర సుదీర్ఘమైనది
- ఈ దేశంలో చాలా కాలం దశాబ్దాల పాటు తెలుగువారిని మద్రాసీలు



సూర్యాపేట

బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.. 2001లో గులాబీ జెండా ఎగురవేసి ఒక్కడిగా బయల్దేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీ కోసం రక్తం ధారపోస్తున్న అన్నదమ్ముళ్లకు, అక్కాచెల్లెళ్లకు హృదయపూర్వక వందనాలు. ఇది అరుదైన సందర్భం. తెలుగు రాజకీయాలు.. తెలంగాణ, ఏపీ కలిపి చూస్తే మన చరిత్ర సుదీర్ఘమైనది. ఈ దేశంలో చాలా కాలం దశాబ్దాల పాటు తెలుగువారిని మద్రాసీలు అని పిలిచేవారు. కానీ నందమూరి తారకరామారావు టీడీపీ స్థాపించి తెలుగువారి గొప్పతనాన్ని ఎలుగెత్తి చాటారు. ఆ తర్వాత ఈ దేశంలో తెలంగాణ కంటూ ప్రత్యేక అస్తిత్ ఉందని, పౌరుషాల గడ్డ ఉన్నది అని ఎలుగెత్తి చాటిన నాయకుడు కేసీఆర్. - మిగతా3లో



## నక్సల్స్‌కు అమిత్‌షా

# వార్నింగ్

- లొంగిపోయేందుకు మావోయిస్ట్‌లకు కేంద్రం అవకాశం ఇస్తుంది
- కాదు కూడదు అంటే వారి పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోంది
- వచ్చేడాది మార్చి నెల లోపు నక్సలిజాన్ని అంతచేస్తాం

# ఆటోమొబైల్ మార్కెట్‌ను శాసిస్తున్న భారత్



**ముంబై :** దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమలో మారుతీ సుజుకీ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ. ఇది ప్రధానంగా పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్లను విడుదల చేస్తుంది. ధర చాలా వరకు అందుబాటులో ఉంచడం దీని ప్రత్యేకత. అందుకే గత దశాబ్దాల కాలంగా కూడా మారుతీ అంటే ప్రజలకు ఎనలేని అభిమానం. కారు కొనాలని కోరిక ఉండి కొనలేక భాదపడుతున్న వారికీ మారుతీ తక్కువ ధరలోనే తన ప్రసిద్ధ మోడళ్లను అందిస్తూ సొంత కారు కలిగి ఉండాలనే కోరికను నెరవేర్చుతుంది. అమ్మకాల్లో ప్రతేడాది కూడా మొదటి స్థానంలో నిలవడం మారుతీకే చెందుతుంది. మార్కెట్లో చాలా కార్ల తయారీ కంపెనీలు ఉన్నప్పటికీ మారుతి సుజుకీ కార్లంటేనే మన దేశంలో చాలా మందికి ఇష్టం. సాధారణంగా ఏ రంగంలో అయినా పోటీ అనేది కామన్ గా ఉంటుంది. అయితే ఆటోమొబైల్ రంగంలో ఇది మరికాస్త ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఉత్పత్తి, ఆదాయం పొందడంలో ఎవరికీ వారు పోటీగానే ఉంటారు. ఆటోమొబైల్ రంగంలో ప్రధాన తయారీదారులుగా యూరోపియన్, అమెరికన్, జపనీస్, కొరియన్, చైనా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రపంచ ఆటోమొబైల్ పరిశ్రమలో అగ్ర స్థానంలో ఉన్న టాప్ కంపెనీలను గురించి తెలుసుకుందాం.

టయోటా : జపాన్లో అత్యధికంగా 40శాతం మార్కెట్ షేర్ తో టయోటా కార్లే ఉంటాయి. కిచిరో టయోడా 1937లో దీన్ని స్థాపించారు.ప్రస్తుతం మన ఇండియాలో మారుతి సుజుకీ భాగస్వామ్యంతో కార్లను విక్రయిస్తుంది.

మెర్సిడెస్ బెంజ్ : కాస్ట్లీ కార్లకు పెట్టింది పేరు మెర్సిడెస్ బెంజ్. జర్మనీకి చెందిన కార్ల్ బెంజ్, గొట్టి లీబ్ డెయిమ్లర్ మెర్సిడెస్ బెంజ్ ను నెలకొల్పారు. 1926లో ఈ కంపెనీ ఉత్పత్తి చేసిన తొలికారు మార్కెట్లోకి వచ్చింది.

బుగాటి : లగ్జరీ కార్లను ఉత్పత్తి చేయడంతో దీనికి సాటి మరొకటి లేదు. 1909లో ఫ్రాన్స్కి చెందిన ఎట్టోర్ బుగాటి ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

బీఎండబ్ల్యూ : సెలబ్రిటీలు కోరుకునే కారు ఇది. కార్ల్ రాప్, గుస్తోవ్ ఓట్టో 1916లో జర్మనీలో బీఎండబ్ల్యూ కంపెనీనీ స్థాపించారు. ఈ సంస్థ ప్రారంభంలో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్లను తయారుచేసేది.

లంబోరిని : స్టేటస్ సింబల్ గా కార్లను వాడాలనుకునే వారు ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేస్తుంటారు. లంబోర్గిని మెర్రుష్షియో 1963లో ఇటలీలో స్థాపించారు. లగ్జరీ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

రోల్స్ రాయ్స్ : 1906లో బ్రిటిష్కి చెందిన చార్లెస్ రోల్స్, హెన్రీ రాయ్స్ రూపొందించిన లగ్జరీ కార్ల కంపెనీ ఇది. వీరి పేర్ల మీదుగానే రోల్స్ రాయ్స్ అయ్యింది. ఈ కార్లు ధరకు తగ్గట్లే రాయల్ లుక్ ను కలిగి ఉంటాయి.

ఆడి : జర్మనీకి చెందిన ఆగస్ట్ హోర్స్ అనే వ్యక్తి 1909లో ఈ సంస్థను నెలకొల్పారు. ఫోక్స్ వాగన్ గ్రూప్ కు చెందిన సంస్థ ఇది.

టెస్లా : 2003లో మార్టిన్ ఎబహార్ట్, మార్క్ టార్పెన్నింగ్ కలిసి టెస్లాను స్థాపించారు. 2004లో ఎలాన్ మస్క్ టెస్లాలో పెట్టుబడిదారుడిగా చేరి 2008కి సీఈఓ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు టెస్లా మస్క్ సొంతం.

ల్యాండ్ రోవర్ : 1947లో జాగ్వార్ ల్యాండ్ రోవర్ అనే వ్యక్తి బ్రిటన్లో ఈ కంపెనీని స్థాపించారు. తొలి కారు 1948లో మార్కెట్లోకి వచ్చింది. 2008లో టాటా ఈ సంస్థని కొనుగోలు చేసింది.

# ఎయిర్ లైన్స్‌లో ఇండిగో హవా



**ముంబై :** జీవితంలో ఒక్కసారి అయినా విమానం ఎక్కాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. కానీ విమాన ప్రయాణం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి చాలా మందికి అందనంత దూరంలో ఉంటుంది. మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇందుకోసం చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి. సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో భారత్ దూసుకుపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ఈ దశాబ్ధం చివరి నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు భారత విమానయాన రంగం కూడా గత పదేళ్ల కాలంలో బలమైన వృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా భారత్ అవతరించింది. పదేళ్ల కిందట 5వ స్థానంలో ఉన్న డొమెస్టిక్ ఎయిర్‌లైన్ మార్కెట్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకుంది.పదేళ్ల కిందట భారత్ దాదాపుగా ఎనిమిది మిలియన్ల సీట్లతో 5వ డొమెస్టిక్ ఎయిర్ లైన్ మార్కెట్‌గా ఉండేది. ఇండోనేషియా 4వ స్థానంలో, బ్రెజిల్ 3వ స్థానంలో ఉండేవి. అమెరికా, చైనాలు వరుసగా తొలి రెండుస్థానాలను ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా అవతరించింది.బ్రెజిల్, ఇండోనేషియాలను దాటి ఏప్రిల్ 2024లో 15.6 మిలియన్ సీట్ల ఎయిర్‌లైన్ సామర్థ్యంలో మూడో స్థానానికి చేరినట్లు సంబంధిత శాఖ చేరుకుంది. ప్రస్తుత విమానయాన మార్కెట్లో దేశీయ ఎయిర్ లైన్స్ సంస్థలు ఎంతెంత వాటా కలిగి ఉన్నాయో చూద్దాం. ఇండిగో 65.2శాతం, ఎయిర్ ఇండియా 25.7శాతం, అకాసా ఎయిర్ 4.7శాతం, స్పైస్ జెట్ 3.2శాతం, అలియన్స్ ఎయిర్ లైన్స్ 0.6శాతం, స్టార్ ఎయిర్ 0.4శాతం, ఫ్లై 91 0.1శాతం, ఇతర కంపెనీలు 0.1శాతంగా ఉన్నాయి.గత పదేళ్లో ఇండిగో దాని మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకుంది. 2014లో 32 శాతం కెపాసిటీ నుంచి నేడు అది 62శాతానికి పెరిగింది. మిగిలిన మార్కెట్ కేవలం 0.7 శాతం మాత్రమే వృద్ధి చెందింది. అయితే ఇండిగోలో దేశీయ సామర్థ్యం వృద్ధి రేటు వార్షికంగా 13.9 శాతంగా ఉందని వెల్లడించింది. గతేడాది నవంబర్ 19న ఒక్కరోజులోనే భారత్‌లో విమానయాన సంస్థలు 4,56,910 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాయి. కోవిడ్ తర్వాత ఇదే అత్యధిక సింగిల్ డే ఎయిర్ ట్రాఫిక్. గత పదేళ్లలో దేశంలోని విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 157కి పెరిగింది.

# ‘కోర్టులోనే తేల్చుకుంటా’.. దిశ కేసుపై ఆదిత్య ఠాక్రే!

**ముంబై:** ఐదేళ్ల క్రితం చనిపోయిన నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశ సాలియన్ కేసులో ఊహించని మలుపు తిరిగింది. దిశ సాలియన్ ముంబైలోని ఓ భవనం నుంచి పడిపోవడంతో మరణించారు. పోలీసులు ప్రమాదవశాత్తూ సంభవించిన మరణంగా అప్పట్లో కేసు నమోదు చేశారు. తాజాగా శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, ఇతరులపై కేసు నమోదు చేయాలని దిశ తండ్రి సతీశ్ సాలియన్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెది ప్రమాదవ శాత్తూ జరిగిన మరణం కాదని, ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టి, హతమార్చారని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఆదిత్య ఠాక్రే స్పందించారు. న్యాయ స్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు.

**కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే**

దిశ సాలియన్ జూన్8,2020 ముంబైలోని మలాద్ అనే ప్రాంతానికి చెందిన అపార్ట్‌మెంట్ 14వ ఫ్లోర్ నుంచి కింద పడి చనిపోయారు. విచారణ చేపట్టిన పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్‌లో(ఏడీఆర్)ప్రమాదవశాత్తూ మరణించినట్లు కేసు నమోదు చేశారు. సరిగ్గా ఆ ఘటన జరిగిన ఆరురోజుల తర్వాత బాంద్రాలోని తన ఫ్లాట్‌లో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అనుమానాదాస్పద స్థితిలో మరణించారు.

**దిశ సాలియన్ తండ్రి సంచలన ఆరోపణలు**

దిశ సాలియన్, సుశాంత్ సింగ్ రోజుల వ్యవధిలో ఇద్దరూ అనుమానాస్పదంగా మరణించడంపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తూ పడి చనిపోయినట్లు తేల్చారు. పోలీసుల దర్యాప్తుపై దిశ తండ్రి సైతం సంతృప్తిని వ్యక్తం చేశారు. తమ కుమార్తె మరణంలో ఎలాంటి అనుమానం లేదని, కేసు దర్యాప్తుపై పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే అనూహ్యంగా ఐదేళ్ల తర్వాత దిశ సాలియన్ కేసు ఊహించని మలుపు తిరిగింది. గురువారం దిశ తండ్రి సతీష్ సాలియన్ సంచలన ఆరోపణలు చేస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

**కింద పడితే ఒక్క దెబ్బకూడా తగల్లేదంట**

ఆ పిటిషన్‌లో జూన్ 8,2020లో దిశ తన ఇంట్లో పార్టీని ఏర్పాటు చేసిందని,ఆ పార్టీకి శివసేన యూబీటీ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే, అతని బాడీ గార్డ్‌లు, నటులు సూరజ్ పంచోలి, డినో మోరియాలు పాల్గొన్నారని తెలిపారు. పార్టీలో తన కుమార్తె సామూహిక అత్యాచారానికి గురైందని, బలవంతంగా, క్రూరంగా లైంగిక వేధింపులకు గురైంది’ అని ఆమె తండ్రి పిటిషన్‌లో పేర్కొన్నారు. అదే సమయంలో పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కిందపడి దిశ చనిపోయిందని చెబుతున్నప్పటికీ ఆమె శరీరంలో ఒక్క ఫ్రాక్చర్ కూడా లేదని పిటషన్‌లో పేర్కొన్నారు. ఘటనా స్థలంలో రక్తం లేదని అన్నారు.

**అటాప్సీ రిపోర్ట్‌పై అనుమానం**

కేసులో నిందితుల్ని రక్షించేందుకు రాజకీయ పలుకుబడితో దిశ అటాప్సీ రిపోర్ట్‌ను సైతం మార్చారని తెలిపారు. అందుకు ఫోటోగ్రాఫిక్ సాక్ష్యాలే నిదర్శనమన్నారు. నిందితుల్ని కేసు నుంచి భయటపడేసేందుకు రాజకీయ పలుకుబడితో పోలీస్ శాఖ దిశ ప్రమాదవశాత్తూ మరణించారని బలం చేకూరేలా అటాప్సీ రిపోర్ట్‌ను మార్చారని పిటీషన్‌లో వెల్లడించారు. అంతేకాదు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు నాశనం చేయడం, సీసీటీవీ ఫుటేజీలను మార్చడం, పోస్టుమార్టం రిపోర్ట్‌పై ఎలాంటి అనాలసిస్ చేయకుండా హడావిడిగా దహన సంస్కారాలు చేశారని, పొలిటికల్ లీడర్ల ప్రోద్బలంతో పోలీసులు కేసును నీరు గార్చారని చెప్పారు.

**పిటిషన్‌లో సుశాంత్ గురించి ప్రస్తావిస్తూ**

దిశ సాలియన్ తండ్రి సతీష్ సాలియన్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో నటుడు సుంశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణాన్ని ప్రస్తావించారు. మరణించిన రోజే సుశాంత్ సింగ్ భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించారు.కానీ తన కుమార్తె డెడ్ బాడీని 50 గంటలు, అంతకంటే ఎక్కువ సమయం తీసుకుని పోస్టు మార్టం నిర్వహించారు. పోస్టు మార్టం ఆలస్యం వెనక లైంగిక దాడి సాక్ష్యాల్ని ధ్వంసం చేయడం, ప్రధాన నిందితుడు ఆదిత్యా ఠాక్రేను రక్షించే ప్రయత్నం చేసినట్లు మరిన్ని ఆరోపణలు చేశారు.


**సీబీఐకి అప్పగించాలి**

కాబట్టి, తన కుమార్తె దిశా మృతిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) స్వాధీనం చేసుకుని సమగ్ర దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేశారు. అందుకు, 2023లో మానవ హక్కుల సంఘం నేత, సుప్రీం కోర్టు,హై కోర్టు లిటిగెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రషీద్ ఖాన్ పఠాన్ దాఖలు చేసిన మునుపటి పిటిషన్‌తో తాను దాఖలు చేసిన ఈ కొత్త పిటిషన్‌ను అనుసంధానించాలని అభ్యర్థించారు. దిశ మరణంపై ముంబై పోలీసు చీఫ్‌కి రషీద్ ఖాన్ పఠాన్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో దిశా మరణంలో నిందితులుగా ఉన్న వ్యక్తిలపై హత్యానేరం కింద అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఆ ఫిర్యాదును సైతం పరిగణలోకి తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. 2023లో మహారాష్ట్ర ప్రభుత్వం దిశ మరణంపై ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసింది. కానీ సిట్ దర్యాప్తు అధికారులు దిశ సాయిలిన్ రిపోర్టు ఇంకా సమర్పించలేదు.

**అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం**

దిశ సాలియన్ తంత్రి సతీష్ సాలియన్ తన కుమార్తె మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఐదేళ్ల తర్వాత 228 పేజీల పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై శివసేన(యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అనుమానం వ్యక్తం చేశారు. ఐదేళ్ల క్రితం దిశ మరణిస్తే.. ఇప్పుడే పిటిషన్ ఎందుకు దాఖలు చేశారని ప్రశ్నించారు. మొఘలు చక్రవర్తి ఔరంగజేబ్ సమాధిని తొలగించాలన్న వివాదం మహారాష్ట్రను కుదిపేస్తున్నది.

## మావోలకు గట్టి ఎదురుదెబ్బ




**ఛత్తీస్‌గఢ్ :** మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ – దంతేవాడ జిల్లా సరహిద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ – దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో గురువారం ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రౌహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.

## అసెంబ్లీలో ఏమిటిది అధ్యక్షా..



**పాట్నా, మార్చి 20:** బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల తన విపరీత ప్రవర్తనతో వార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. తాజాగా మరోసారి బిహార్ సీఎం నితీష్ కుమార్ వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏమైందంటే.. బిహార్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతోన్నాయి. ఆ క్రమంలో గురువారం రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) సభ్యుడు సుగయ్ యాదవ్.. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సెల్ ఫోన్ చూస్తూ.. ప్రజా పంపిణి వ్యవస్థకు సంబంధించిన ప్రశ్నలను ఆయన అడుగుతున్నారు. సభలో సభ్యుడు సెల్ ఫోన్‌ను వినియోగించడాన్ని గమనించిన సీఎం నితీష్ కుమార్ ఆగ్రహం కట్టలు తెంచుకొంది. సభలో సభ్యుడు మొబైల్ వాడడంపై ఆయన తీవ్ర అభ్యతరం వ్యక్తం చేశారు. సభలోకి మొబైల్ తీసుకు రాకుడదనే నిబంధన ఉందని ఈ సందర్భంగా సీఎం నితీష్ కుమార్ గుర్తు చేశారు. సభలోకి సభ్యులు ఎవరు మొబైల్ తీసుకు రాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆయన కోరారు. గత పదేళ్లలో సెల్ ఫోన్ వాడకం బాగా పెరిగిందన్నారు. సెల్ ఫోన్ ఇలా వినియోగిస్తే.. భూమి త్వరలో నాశనం అవుతుందన్నారు. సభకు ఎవరైనా మొబైల్ తీసుకు వస్తే.. నిర్ధాక్షణ్యంగా వాటిని బయట పడేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు సీఎం నితీష్ కుమార్ సూచించారు. ఇక ఈ అంశంపై ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ తన సోషల్ మీడియా ఎక్స్ ద్వారా స్పందించారు. మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల ప్రపంచం 10 సంవత్సరాల్లో నాశనం అవుతుందని సీఎం నితీష్ కుమార్ చెబుతున్నారన్నారు. అయితే పర్యావరణ పరి రక్షణ కోసం.. అసెంబ్లీని కాగిత రహితంగా ప్రభుత్వం మార్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సభలో సభ్యులు అడిగే ప్రశ్నలు.. వాటికి సమాధానాలు ఇవ్వాలంటే.. సెల్ ఫోన్ లేదా ట్యాబ్ వినియోగించాల్సి ఉందన్నారు. కానీ కంప్యూటర్ అంటే తెలియని బిహార్ సీఎం నితీష్ కుమార్‌కు.. సెల్ ఫోన్ సైతం సమస్యగా మారిందని వ్యంగ్యంగా అన్నారు. బిహార్‌కు టెక్నాలజీ వ్యతిరేకి, యువత, విద్యార్థులు, మహిళలకు వ్యతిరేకి అయిన సంప్రదాయవాది అయిన ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమని తేజస్వీ యాదవ్ అభివర్ణించారు. సీఎం నితీష్ కుమార్ వ్యాఖ్యలను తేజస్వీ యాదవ్ ఖండించారు.

## నక్సల్స్‌కు అమిత్‌షా వార్నింగ్



**ఢిల్లీ :** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నక్సల్స్‌కు హెచ్చరికలు జారీ చేశారు. లొంగిపోయేందుకు మావోయిస్ట్‌లకు కేంద్రం అవకాశం ఇస్తుంది. కాదు కూడదు అంటే వారి పట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. వచ్చేడాది మార్చి నెల లోపు నక్సలిజాన్ని అంతచేస్తామని పునరుద్ఘాటించారు. గురువారం, ఛత్తీస్ ఘడ్ దండకారణ్యంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 22మంది (అమిత్‌షా ట్విట్ చేసే సమయానికి)మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై అమిత్‌షా ఎక్స్ వేదికగా స్పందించారు. ‘నక్సల్ భారత్ ముక్త్ అభియాన్’ భారత సైనికులు మరో విజయం సాధించారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బిజాపుర్,కంఖేర్ రెండు వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన కూంబింగ్‌లో 22మంది నక్సల్స్ మరణించారు. కేంద్రం నక్సల్స్ లొంగిపోయేందుకు అవకాశం ఇస్తుంది. కాదు కూడదు అంటే.. వారిపట్ల కేంద్రం కఠినంగా వ్యవహరిస్తోందని హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి లోపు నక్సల్స్ రహిత దేశంగా భారత్‌ను తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత ప్రయాణం

**మానవత్వం చాటుకున్న బెల్లంపల్లి ఆటో యూనియన్ నాయకులు**



**బెల్లంపల్లి,మార్చి20(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణ ప్రాంత ప్రజలకు రేపు 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు బెల్లంపల్లి నుండి వారి ఎగ్జామ్స్ సెంటర్లలో విద్యార్థులను దించుటకు ఆటోలు ఏర్పాటు చేసినట్లు ఆటో యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్టిక్కర్ ఉన్న ఆటోలు మాత్రమే పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత సేవ అందిస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని పరీక్షలు రాస్తున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు తెలిపారు. గత కొన్ని ఏళ్ల నుండి ఆటోనే జీవితంగా నమ్ముకొని స్కూల్ పిల్లలను స్కూల్లో దించుటకు ఆటో డ్రైవర్లు ఎంతో జాగ్రత్తగా తీసుకువెళ్లి స్కూల్లో దింపి అంతే జాగ్రత్తగా మళ్లీ వారి ఇంట్లో బాధ్యతగా దింపుతున్నారు ప్రైవేట్ స్కూళ్లకు ఆటో నడుపుతున్న ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హరీష్‌రావుపై 2024 డిసెంబర్‌లో ఈ కేసు నమోదు అయింది. రాజకీయ కుట్రపూరితంగానే తనపై కేసు పెట్టారని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. మొదట్లో ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెబుతూ వచ్చిన హైకోర్టు ఇవాళ(20 మార్చి 2025) కీలక తీర్పు వెల్లడించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ చేయకుండానే పోలీసులు ఈఎఫ్ ఫైల్ చేశారని కోర్టు తప్పుపట్టింది. సుదీర్ఘ వాదనల అనంతరం తుదితీర్పును వెలువరించింది.హరీష్ రావుపై నమోదైన కేసులో ఎలాంటి ఆధారాలు లేని అందుకే కొట్టేస్తున్నట్టు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీఆర్ఎస్ నేతలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టడం సర్వసాధారమైపోయిందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి హైకోర్టు గుణపాఠం నేర్పిందని అభిప్రాయపడ్డారు. చక్రధర్‌గౌడ్ అనే వ్యక్తి ఈ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తన ఫోన్‌ను ట్యాప్ చేసి వేధించారని పంజాగుట్ట పోలీసులకు కంప్లైంట్ చేశారు. దీని ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత కేసని కొట్టేయాలని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇరు వర్గాల వాదనలు ఫిబ్రవరి 27 నాటికే పూర్తి అయ్యాయి. తీర్పును మాత్రం హైకోర్టు గురువారం వెలువరించింది. హరీష్‌రావు తరపున దామ శేషాద్రినాయుడు, ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. ప్రభుత్వం భయభ్రాంతలుకు గురి చేసేలా కేసులు పెడుతోందని ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. ఈ కేసు వేసిన వ్యక్తి చక్రధర్‌గౌడ్‌పై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి కేసులు ఉన్న వ్యక్తికి మద్దతుగా ప్రభుత్వం వాదనలు చేస్తోందన్నారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారని వాదించారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు కేసును బలపరిచే ఎలాంటి సాక్ష్యాలు లేవని తేల్చింది. అందుకే ఈ కేసు కొట్టేస్తున్నట్టు తీర్పు ఇచ్చింది. ఇప్పటికే ఇలాంటి ఫోన్ ట్యాపింగ్ కేసులో కొందరు అధికారులు ఇరుక్కున్నారు. ఆ కేసు సాగుతున్న టైంలోనే హరీష్‌రావుపై కేసు నమోదు కావడం అప్పట్లోనే సంచలనంగా మారింది. ఆయన్ని కూడా అరెస్టు చేస్తారనే ప్రచారం జరిగింది. ఇంతలో హైకోర్టు జోక్యంతో కేసు విచారణకు అడ్డంకి ఏర్పడింది. ఇప్పుడు ఏకంగా కేసు కొట్టేయడంతో ఏం చేయనున్నారనే ఉత్కంఠ నెలకొంది.

## కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద నేటి నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్, యాక్ట్ -2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తుర్వులు గురువారంనాడు వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమిషనర్ తెలిపారు


## ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన నీరుడు శేఖర్..



**బండ్లగూడ,మార్చి 20** మల్కాజ్ గిరి లోక్ సభ సభ్యుడు ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.బండ్లగూడ జాగిర్ మున్సిపల్ మాజీ ఉపసర్పంచ్, కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఈటల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం కట్ చేయించి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈటల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని...ప్రజాసేవలో తరించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

## పని భారంతో అస్వస్థకు గురైన గని కార్మికుడు

**పరామర్శించిన ఐఎన్టీయూసీ నాయకులు**



**మందమర్రి,మార్చి20(సూర్య రేఖ)** మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 గని అధికారులు అధిక పని భారం మోపడంతో తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికుడు శశికాంత్ ను రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ లు గురువారం ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాసిపేట 1 గని అధికారులు కార్మికులపై అధిక పని భారం మోపుతుండడంతో వారు తీవ్ర అస్వస్థకు గురై ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు గనిలో చోటు చేసుకుంటున్నాయని, అందుకు ఉదాహరణగా శశికాంత్ అస్వస్థతనే చెప్పవచ్చని స్పష్టం చేశారు. రూపు స్లైసర్ శశికాంత్ ను ఫ్రీ షిఫ్ట్ విధులకు రమ్మని పిలిచిన గని అధికారులు ఉదయం 5 నుండి సాయంత్రం 3 గంటల వరకు పని భారం మోపుతూ వారి ఆకలి దప్పికలకు గని అధికారులు ఏర్పాట్లు చేయక, కనీసం తినడానికి బిస్కెట్లు కూడా ఇవ్వలేకపోవడం వలన కార్మికుడు తీవ్ర అస్వస్థకు గురై ఆర్కేపి ఏరియా ఆసుపత్రిలో చేరడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు బెదిరింపులు, వేధింపులు తీవ్రం కావడంతో అనేక మంది కార్మికులు మానసిక వేదనకు గురవుతున్నారని, వ్యక్తిగతంగా టార్చర్ చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ప్రశ్నించిన వారిపై చార్జిషీట్, సస్పెన్షన్ల, షిఫ్ట్ మార్పులు, వార్నింగ్ లెటర్ల పేరిట వేధింపులకు పాల్పడుతున్నాడని గని కార్మికులు వారికి చెబుతున్నట్లు వారు తెలిపారు. శశికాంత్ కు సహాయకులుగా శిక్షణ పొందిన వారిని కాకుండా వేరే వారిని కేటాయించడంతో పనిభారం మొత్తం శశికాంత్ పై పడి ఈ పరిస్థితి నెలకొన్నదని, ఆ పనికి తగు శిక్షణ గల కార్మికులను కేటాయించాలని ప్రాధేయపడినప్పటికీ పేడచేవినబెట్టి తన ఇష్టానుసారంగా తను చెప్పిన వారితోనే పని చేసుకోవాలని హుకుం జారీ చేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఈ సంఘటన కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**రామకృష్ణాపూర్,మార్చి20(సూర్య రేఖ)** మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ క్రాస్ రోడ్ వద్ద గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి.రాజు హాజరై చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గత 5 సంవత్సరాలుగా చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చుస్తున్న మనం ఫౌండేషన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులని కమీషనర్ శాలువాతో సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 7 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పొలం సత్యం,9 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుపతి,మనం ఫౌండేషన్ అధ్యక్షుడు నవీన్,ఉపాధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకున్న కాలనీవాసులు



**రామాయంపేట,మార్చి20(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రైతు బజార్ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతూ ఓ ఇంటి తాళం ధ్వంసం చేసేందుకు ప్రయత్నించగా స్థానికులు పట్టుకున్నారు. పోలీసులకు సమాచారం అందించి వారిని అప్పగించారు. నిందితుడు సిద్దిపేటకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.పరువు కేసులు ఉన్నట్టు తెలుస్తుంది.

## ఎంపైర్ ప్యాలెస్ లో ఘనంగా ఇఫ్తార్ విందు పాల్గొన్న బహదూర్‌పురా ఎమ్మెల్యే మొహమ్మద్ ముబీన్

**రాజేంద్రనగర్,మార్చి20(సూర్యరేఖ)** ఇ తెహద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకొని ఎంపైర్ ప్యాలెస్ లో దావత్ ఏ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహదూర్ పురా శాసన సభ్యులు మొహమ్మద్ ముబీన్,మాజీ శాసన సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ లిమిటెడ్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారుకీలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఇతెహద్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అలీఖాన్(షాకీర్),ఉపాధ్యక్షులు సయ్యద్ ఖరీముద్దీన్,ప్రధాన కార్యదర్శి సిహెచ్ నందీశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ హుస్సేన్, విద్యుత్ అధికారులు,కాంట్రాక్టర్లు,ఓ అండ్ ఎం కార్మికులు,ఆర్టిసన్ కార్మికులు, స్పాట్ బిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపైర్ ప్యాలెస్ లో ఘనంగా ఇఫ్తార్ విందు..

**పాల్గొన్న బహదూర్‌పురా ఎమ్మెల్యే మొహమ్మద్ ముబీన్**



**రాజేంద్రనగర్,మార్చి20** ఇ తెహద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకొని ఎంపైర్ ప్యాలెస్ లో దావత్ ఏ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహదూర్ పురా శాసన సభ్యులు మొహమ్మద్ ముబీన్,మాజీ శాసన సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ లిమిటెడ్ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారుకీలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఇతెహద్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అలీఖాన్(షాకీర్),ఉపాధ్యక్షులు సయ్యద్ ఖరీముద్దీన్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నందీశ్వర్,వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ హుస్సేన్,విద్యుత్ అధికారులు,కాంట్రాక్టర్లు,ఓ అండ్ ఎం కార్మికులు,ఆర్టిసన్ కార్మికులు,స్పాట్ బిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక..

**బీఆర్ఎస్ యువనేత పట్లోల కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మార్చి20** ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో కఠోర దీక్షతో ఉపవాసాలను నిర్వహించడంలో భాగంగా ఇఫ్తార్ విందును రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ లో ముస్లిం సోదరులు నిర్వహించారు.ఇఫ్తార్ విందులో బీఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డి పాల్గొని దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు పండ్లు అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పట్లోల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి,కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,పి.రమేష్ చారి,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీపై హర్షం వ్యక్తం చేసిన పాక జ్ఞానేశ్వరి



**కామారెడ్డి,మార్చి20(సూర్య రేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొనడం అభినందనీయమని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆమె అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఆమె గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ఆమె అన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం





**విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం..**

**శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల సందర్శనలో డీఈఓ సుశీంద్రరావు**

**రాజేంద్రనగర్,మార్చి 20** రంగారెడ్డి జిల్లా పరిధిలో పదవ తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆయన పదవ తరగతి పరీక్ష ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.వేసవి కాలం నేపథ్యంలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు.ఈ మేరకు అధికారుల స్పష్టమైన ఆదేశాలను జారీ చేశామని వెల్లడించారు.ప్రధానంగా మంచినీరు, ఫర్నీచర్, ఫ్యాన్లు, టాయిలెట్లు, ఇతర సదుపాయాలను కల్పించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు.ఈ మేరకు పర్యవేక్షణ కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం శివరాంపల్లి సీపీఎస్ ప్రైమరీ పాఠశాలకు వెళ్లి తరగతి గదులలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు.వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిషన్ నాయక్, రాజేంద్రనగర్ జోనల్ సెక్రటరీ గాంగ్యనాయక్, సుదర్శన్, జంగయ్య, నర్సింహా చారి,వెంకటయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బాల్యంలోనే బలమైన విద్య పునాదులు







**డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి**

**కామారెడ్డి,మార్చి20(సూర్యరేఖ)** బాల్యంలోనే బలమైన విద్య పునాదులు వేయడం ఎంతో ముఖ్యమని ఆర్కే గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ సీఈవో డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్కిడ్స్ హై స్కూల్లో గురువారం యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నారుల విద్య ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన ఘట్టమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు.పిల్లల ప్రతిభను ప్రోత్సహించి వారికి మద్దతుగా నిలిచిన టీచర్లకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.వారి బోధన వల్ల పిల్లల్లో విశ్వాసం పెరిగిందని తల్లిదండ్రులు అన్నారు.ఈ విద్యా సంవత్సరం మా పిల్లల అభివృద్ధిని చూసి తామెంతో ఆనందిస్తున్నామని విద్యార్థులకు గొప్ప భవిష్యత్తు అందించేందుకు ఆర్కిడ్స్ స్కూల్ నిరంతరం కృషి చేస్తుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ సిహెచ్ గోవర్ధన్ రెడ్డి,సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి,డైరెక్టర్ మరి సదాశివారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ మరి భూలక్ష్మి,అకాడమీ ఇంచార్జ్ వసంత హాజరై విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..టీచర్లు విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన బోధనను కొనియాడారు.డైరెక్టర్ మర్రి సదాశివారెడ్డి విద్య ప్రమాణాలను మెరుగుపరిచే విధానాల గురించి పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో గళం విప్పిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ప్రశ్నించే గొంతుకతో కదిలిన అధికార యంత్రాంగం

మాసబ్ చెరువులో అక్రమంగా పూడ్చిన మట్టిని

తీసివేస్తున్న హైడ్రా అధికారులు





**తుర్కయంజాల్,మార్చి20(సూర్య రేఖ)** గత ప్రభుత్వ హయాంలో జరిగిన మాసాబ్ చెరువు ఆక్రమణలపై అసెంబ్లీలో నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గళం విప్పారు.అసెంబ్లీలో లేవనెత్తిన అంశాలపై తుర్కయాంజాల్ మాసబ్ చెరువులో అక్రమంగా పూడ్చిన మట్టిని హైడ్రా అధికారులు గురువారం తొలగిస్తున్నారు. చెరువును రెండు ముక్కలు చేసి కబ్జా చేస్తున్నారని,గతంలో మాసబ్ చెరువు పరిరక్షణ సమితి ఎన్నో ఏళ్లుగా చెరువును కాపాడాలని పార్టీలకతీతంగా ఏకమయ్యామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.అక్రమంగా మాసబ్ చెరువు మధ్యలో నిర్మించిన రోడ్డును టాటా హిటాచి,జేసీబీలతో హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్,మున్సిపాలిటీ అధికారులు,ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు,అఖిలపక్షాల నేతలు,బోసుపల్లి ప్రతాప్,బచ్చిగళ్ళ రమేష్, మహేందర్ రెడ్డి, కిషన్, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలి

**కెవిఆర్**

**కామారెడ్డి,మార్చి20(సూర్యరేఖ)**ఽకామారెడ్డి నియోజకవర్గంలో జిల్లా కేంద్రంతో పాటు గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి అన్నారు. ఆయన గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవన్ తో కలిసి వేసవికాలంలో నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యల విషయమై సంబంధిత అధికారులతో కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన డిపిఓ, ఎంపీడీవో,ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గంలో వేసవికాలంలో కామారెడ్డి పట్టణం, గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,ప్రజలు ఏ ఒక్క చోట ఇబ్బంది పడవద్దని అధికారులకు తెలియజేశారు.



## కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను ఒకే తల్లి బిడ్డలుగా గౌరవిస్తుంది

**రాష్ట్ర పి.సి.సి.అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,మార్చి 20** కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను ఒకే తల్లికి జన్మించిన బిడ్డలుగా గౌరవిస్తుందని రాష్ట్ర పి.సి.సి. అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. వారాసిగూడలో బుధవారం సాయంకాలం సీనియర్ కాంగ్రెస్ లీడర్ స్వర్గీయ జాహంగీర్ గృహంలో భారీ ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు.పార్టీలో ముఖ్య అతిధిగా రాష్ట్ర పి.సి.సి.అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజ్యాంగం ప్రసాదించిన అన్ని హక్కులు ఈ దేశ ప్రజలందరికి దక్కాలని కాంగ్రెస్ కృషి చేస్తోందని,మతం ఆధ్యాత్మిక,భక్తి, విశ్వాసంకి సంబందించిన పవిత్ర భావన, అంతేగాని రాజకీయం, ఓట్లు సాధించే సాధన కాదని అన్నారు. పవిత్ర రంజాన్ ఉపవాసాల మాసంలో ముస్లిం సోదరులు,సోదరీమణులు భక్తి శ్రద్దలతో ఉపవాసాలు చేస్తూ నమాజులు నిర్వహిస్తారని తెలిపారు.వీరి ఆరాధనల్లో సమాజం,దేశ సుఖశాంతుల కోసం ప్రార్ధిస్తారని,రంజాన్ సందేశం ఇదేనని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మహ్మద్ జహంగీర్ పుత్రులు మహ్మద్ అజ్గర్ నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఖైరతాబాద్ డి.సి.సి.అధ్యక్షులు రోహిత్ రెడ్డి,యం. సాయి కుమార్,జాతీయ స్థాయి జర్నలిస్ట్ అబ్దుల్ బషీర్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు

**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**



**మందమర్రి,మార్చి20(సూర్యరేఖ)**మందమర్రి సర్కిల్ పరిధిలోని 363 జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను (బ్లాక్ స్పాట్) గుర్తించి,ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీసు అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లను) మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్,రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ లతో కలిసి గురువారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ..జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని,అందులో భాగంగా వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, మూలమలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు,సూచిక బోర్డులను,కీలకమైన కూడళ్ల వద్ద లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.అదే విధంగా జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల ప్రజలు నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే రోడ్డు దాటాలని,రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఆయన సూచించారు.రాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలు నిల్పవద్దని ఏదైనా సమస్య వచ్చి వాహనాలు నిలిచిపోతే వెంటనే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో సన్నగిల్లుతున్న నమ్మకం..

**కేటీఆర్ సూర్యాపేట జిల్లా పర్యటన నేపథ్యంలో మణికొండ నుంచి తరలిన నాయకులు**



**మణికొండ,మార్చి20**బీఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో రోజురోజుకు విశ్వాసం బలపడుతుందని కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు ఇప్పుడిప్పుడే బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు పార్టీ పటిష్టతకు సూర్యాపేట జిల్లాకు బయలుదేరిన నేపథ్యంలో మున్సిపాలిటీ నుంచి పుప్పాలగూడ నర్సింహ్మ స్వామి ఆలయం నుంచి సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ. ప్రజలు కాంగ్రెస్‌తో విసిగిపోయారని వివరించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి పదవుల కోసం పాకులాడుతూ కాంగ్రెస్ మార్క్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు కాంగ్రెస్ పాలకులకు బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంభగళ్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,రూపా రెడ్డి,అందె లక్ష్మణ్ రావు, ఉపేందర్నాథ్ రెడ్డి,సంగం శ్రీకాంత్,కీర్తి లతా గౌడ్,మాల్యాద్రి నాయుడు,రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి,గోరుకంఠి విఠల్,బండమీది మల్లేష్,బుద్దోలు బాబు,భాను చందర్, రామసుబ్బా రెడ్డి,సుమనళిని, సుమన్,బొడ్డు శ్రీధర్,షేక్ ఆరీఫ్,శ్రీనివాస్ చారి,రాజు, మౌనేష్,తిరుపతి,సాగర్,నరేష్,శేఖర్ తదితరులు అన్నారు.

## అధికారులు అంకితభావంతో పనిచేయాలి

**షబ్బీర్ అలీ**



**కామారెడ్డి,మార్చి20(సూర్యరేఖ)** ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఆయా పథకాల కింద నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కార్యాలయాల సముదాయంలో అర్బన్ శాసన సభ్యులు దాన్ పాల్ సూర్యనారాయణ గుప్తా,కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతులతో కలిసి అమృత్ 200 పథకం పనుల ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు.సుమారు రూ.400 కోట్ల విలువగల పనులకు గత జనవరి నెలలో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి షబ్బీర్ అలీ ఇతర ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేసిన విషయం విధితమే.ప్రస్తుతం ఆ పనులు ఏ దశలో కొనసాగుతున్నాయనే వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు.నిధుల కొరత ఎంత మాత్రం లేదని,పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు అంకితభావంతో కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే దాంపల్ సూర్యనారాయణ గుప్తా,చైర్మన్ కేశవ వేణు,మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్,పబ్లిక్ హెల్త్,మిషన్ భగీరథ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కొల్చారం,మార్చి20(సూర్య రేఖ)** పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈవో సత్యనారాయణ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 21 వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు.మండల కేంద్రంలోని కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 179 మంది విద్యార్థులు,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొల్చారంలో 116 మంది విద్యార్థులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (వివోసి) రంగంపేటలో 200 మంది విద్యార్థులు,ప్రాథమిక పాఠశాల రంగంపేటలో 100 మంది విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయన్నారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు,వైద్య సదుపాయాలు,అందుబాటులో ఉన్నాయన్నారు.పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థకు ఆదరణ కరువాయే.ఈ సంస్థకు మంత్రి దిక్కు లేక పాయే..








**సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణిరాంసింగ్**

**బెల్లంపల్లి,మార్చి20 (సూర్యరేఖ)** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఉద్దేశించి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణిరాం సింగ్ మాట్లాడుతూ...రాష్ట్ర బడ్జెట్ కంటి తుడుపు చర్యలాగే ఉందని, రాష్ట్రంలోని ఏ రంగాలకు కూడా సరైన బడ్జెట్ ను కేటాయించలేదని అన్నారు.ముఖ్యంగా సింగరేణి సంస్థకు, బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమని రేవంత్ రెడ్డి సర్కార్ బడ్జెట్ విషయంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఎన్నికల మేనిఫెస్టోలోని హామీని నెరవేర్చే విధంగా బడ్జెట్ రూపొందించలేదని,విద్యా వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్న రేవంత్ ప్రభుత్వం అందాల ఆస్కార్ పోటీలపైన చూపించే శ్రద్ధ సింగరేణి సంస్థపైన చూపడం లేదని తీవ్రంగా మండిపడ్డారు.సింగరేణి సమస్తకు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని,తెలంగాణకే తల మాణికంగా ఉన్న సింగరేణికి బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు.ఈ ప్రాంతం నుండి గెలిసిన ఎమ్మెల్యేలు కొత్త బావుల గురించి,కార్మికుల క్షేమం గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటని రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుత కార్మికులకు కనీస సౌకర్యాలు, ఏర్పాటు చేయాలని,రిటైర్ కార్మికులకు, అమలవుతున్న పెన్షన్ 1999 నుండి 500 కు 600 పెన్షన్ వస్తున్న వారి గురించి,ఇటు ఎమ్మెల్య ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే వారికి కనీస, సౌకర్యాలకు పదివేల రూపాయలు వచ్చేటట్టుగా ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలి కోరారు. కార్మికులకు సొంతింటి కల నెరవేర్చాలి,రిటైర్ కార్మికులకు కరెంటు నీరు ఏర్పాటు చేయాలి,ఇక్కడైతే బొగ్గు నిక్షేపాలు అయిపోయిన ప్రాంతంలో ఉన్న కోటర్లను ఎవరు ఉంటున్నారు వారికి అప్పజెప్పాలి, ఉపయోగపడేటట్టుగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నియోజకవర్గంలో ఒకటి కంపల్సరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి దాదాపు15 నెలలు అవుతున్న ప్రజలు,కార్మికులకు,న్యాయం చేసింది ఏమీ లేదని,ఇప్పటికైనా ముఖ్యమంత్రి కార్మిక శాఖ మంత్రిని నియమించి,కార్మికులకు బడ్జెట్ కేటాయించాలని లేనియెడల టిఎన్టియుసి తరపున పోరాటం సాగిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు కొండాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం..



**రామాయంపేట,మార్చి 20 (సూర్యరేఖ)** రెడ్ క్రాస్ సొసైటీ,రాష్ట్ర కార్యదర్శి,సీఈఓ ప్రొఫెసర్ ఏ. శ్రీరాములు ఆదేశానుసారం తూప్రాన్‌లోని వి.ఎస్.టి.ఇండస్ట్రీస్ సహకారంతో శుక్రవారం 21వ తేదీ "కొండాపూర్" గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు,జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్,కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ,లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండీ మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉచితంగా మెడిసిన్స్ ఇవ్వడం జరుగుతుందనీ, కొండాపూర్ గ్రామంలో జరిగే ఉచిత వైద్య శిబిరంలో అవసరం ఉన్న వ్యక్తులు పాల్గొని,డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులను తీసుకెళ్లాలని వారు కోరారు.అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయబడుతుందని తెలిపారు.వైద్య శిబిరం సందర్భంగా గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు కొండాపూర్ కు చేరుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు.వైద్య శిబిరంలో పాల్గొనాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు దేమే యాదగిరి,దామోదర్ రావు, సతీష్ తో పాటు ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్,మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ పై ఆమోదంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పాలాభిషేకం





**ఉప్పల్,మార్చి 20 (సూర్యరేఖ)**బీసీ కులగణన 42% రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, ల ఆదేశాల మేరకు గురువారం హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హబ్సిగూడ చౌరస్తాలో అంబేద్కర్, విగ్రహానికి, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచాలు కాల్చి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి,సుధాకర్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మ),బ్లాక్ సెక్రెటరీ పేట మురళీకృష్ణ ముదిరాజ్,చింతల బాబురావు హబ్సిగూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,సోల మన్ బాబు, జావిద్,రాజు నాయక్ రాఘవేందర్,గుడిసెల మల్లేష్, రవికుమార్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఆకుల సూరి బాబు, డివిజన్ సెక్రెటరీ సంపత్,డివిజన్ సెక్రెటరీ షేక్ షబ్బీర్, సుమన్ నాయక్,సాయి కిరణ్,ఆది గంగాధర్, మహేందర్, భాస్కర్,సాయి,ఖలీల్,వంగూరి నర్సింగరావు, అంజయ్య, లక్ష్మీనారాయణ,ఏ,నర్సింగ్ రావు, ఇస్మాయిల్, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ కూలీ మృతి..బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**రామాయంపేట,మార్చి20 (సూర్యరేఖ)** విద్యుత్ షాక్ తో సెంట్రింగ్ కూలీ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన చాకలి రాములు (38) బుధవారం సెంట్రింగ్ కూలీ పనుల నిమిత్తం బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి వెళ్ళాడు.అక్కడ గ్రామంలో మహంకాలమ్మ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులు స్లాబ్ వెయ్యడానికి సలాక కడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.మృతి చెందిన రాములు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.మృతునికి భార్య కనక దుర్గ ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

## బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్ పల్లి మండల ఉపాధ్యక్షుడు బండమీది వెంకటయ్య.





**శంకర్ పల్లి,మార్చి20 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమింపబడ్డ పతంగి రాజుభూపాల్ గౌడ్ ను శంకర్ పల్లి మండల బిజెపి ఉపాధ్యక్షుడు బండమీద వెంకటయ్య. మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ స్వలాభం కోసం, స్వార్థం కోసం పనిచేసే పార్టీ కాదని తెలిపారు.దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భావితరాలకు అత్యున్నతమైన దేశంగా అందించాలని భారతీయ జనతా పార్టీ కోరుకుంటుంది అని తెలిపారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్ది,భారతదేశాన్ని ఉన్నతమైన స్థితిలో ఉంచాలని కోరుకుంటుంది.జమ్ము కాశ్మీర్ లో ఉన్న 370 ఆర్టికల్ ను తొలగించి జమ్మూకాశ్మీ ప్రజలకు నూతన ఉత్తేజాన్ని కల్పించారు.370 ఆర్టికల్ వలన జమ్ము కాశ్మీర్ ప్రజలు చాలా నష్ట పోయారు అలాగే ట్రిపుల్ తలాకును తొలగించి ముస్లిం మహిళలకు ఎంతో మేలు చేశారు.గల్లి నుండి ఢిల్లీ వరకు ప్రతి పనికి కేంద్రం నిధులు ఇస్తుందని కొనియాడాడు. ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని కూకటివేళ్లతో తీసేస్తున్నారని తెలిపారు.ఎన్నో సంవత్సరాల అయోధ్య సమస్యను కూడా పరిష్కరించారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే భారతదేశంలో ఒక భారతీయ జనతా పార్టీకే సాధ్యమని తెలిపారు.అదేవిధంగా అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు,బంగ్లాదేశీయులను పంపించు వేయడం ఒక భారతీయ జనతా పార్టీకే సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల సీనియర్ నాయకులు నందుతో కలిసి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు..



**రామాయంపేట,మార్చి 20 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించినందుకు కృతజ్ఞతగా ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో ఎంతో మంది డబ్బున్న కులాల సబ్బండ వర్గాలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దండోరా ఉద్యమానికి సహాయం చేశారని తెలిపారు.అదేవిధంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో ప్రధానమంత్రి మోడీ ఆశీస్సులతో ఈ వర్గీకరణ బిల్లు రూపుదిద్దుకొంది.అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి బృందంకు బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన అన్ని ప్రధాన పక్షాలు బిజెపి,బీఆర్ఎస్ అన్ని పక్షాలకు మాదిగ దండోరా పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా సీనియర్ నాయకులు పాతూరి రాజు,దండోరా సీనియర్ నాయకులు లద్ద నర్సింలు,మల్యాల కిషన్,మాదిగ దళిత నాయకులు శాంతి కుమార్, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకుడు,మాజీ కౌన్సిలర్ బోద్ర అనిల్ కుమార్,మాదిగ జేఏసీ నాయకుడు కర్రె రమేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఏకేరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు జైరిపోతుల అశోక్,విహెచ్పిఎస్ నాయకులు గంగాపురం సంజీవులు, ఎమ్మార్పీ ఎస్ మండల నాయకులు ఎర్ర నరేష్,వెంకటాపురం బాబు,వెంకటాపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ..



**నిజాంపేట,మార్చి, 20(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ...పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు ఇది చివరి దశ అని,విద్యార్థులంతా ఒత్తిడికి గురికాకుండా పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాల,తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.పరీక్ష ప్యాడ్ లకు సహకరించిన ప్రముఖ సంఘ సేవకులు బిజెపి నాయకులు చల్మెటి నరేందర్ కు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రమేష్,రవీందర్,సుచరిత రాణి, రోజా,నాయకులు సిద్ధరాంరెడ్డి,గెరిగంటి బాబు, అమర్,స్వామి,రితీష్,తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో సంబరాలు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు ..**



**ఉప్పల్,మార్చి 20(సూర్యరేఖ)** పిసిసి అధ్యక్షుడు బొమ్మకు మహేష్ కుమార్ గౌడ్,డి సిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,ల ఆ దేశాలమేరకు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణలకు రిజర్వేషన్.కల్పిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులకు తీర్మానం ఆమోదం చేసిన సందర్భంగా గురువారం రామంతపూర్ పెద్ద చెరువు ఆవరణలోని అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంచి నివాళు లర్పించి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి పిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫిక్, ఉప్పల్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, తబిడబోయిన గిరిబాబు,వల్లపు శ్రీకాంత్ యాదవ్, జలీల్ పాషా,నామ్ రాజిరెడ్డి,ఉపేందర్ రెడ్డి,సందీప్ భాస్కర్,బెస్త భాస్కర్,పూస సత్తయ్య,మొగిలి లింగం, గరిక సుధాకర్,ముత్యాల జంగయ్య,ముత్యాల బాబు,సతీష్ గౌడ్, లఘుసాని శ్రీనివాస్ గౌడ్,అజ్మత్ పాషా, మిట్టుగౌడ్, సచిన్, బుల్లెట్ అశోక్,శాగ శ్రీధర్, శంకర్ గౌడ్, సీమకళ్ల జంగయ్య, అరుణ్,సాయి, సంధ్యారాణి, గాయత్రి, మంగ, శోభ, అంబికా లత, శ్రీలత, అబ్దుల్, మట్టిన్, జిల్లు, గొలుసుల స్వామి, కెసిఆర్ నగర్ అధ్యక్షులుస్వామి,అశోక్, విగ్నేష్, కాశమల్ల శంకర్,చింటూ,బెస్ట్ అశోక్ పూస,యూత్ కాంగ్రెస్ చిన్న బాలరాజ్,సూరి,ఐకాన్,సుధాకర్, రాజు,ముత్యాల లక్ష్మణ్,నాగ మల్లయ్య,సాయి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి






**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైంది ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,మార్చి 20(సూర్యరేఖ)** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ముప్పై సంవత్సరాలుగా సాధ్యం కానిది సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బీసీలకు విద్య,ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కూడా సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంపు రెండు చారిత్రాత్మకమైన బిల్లు లకు ఆమోదం తెలుపడం పట్ల హర్షిస్తూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్,డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి పిలుపు మేరకు మల్లాపూర్, మీర్పేట్ హెచ్ బి.కాలనీ డివిజన్ లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో సంబురాలను నిర్వహించారు.ఈ సందర్భంగా డా. బిఆర్. అంబెద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహా లకు పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి,బాణా సంచ పేల్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,హెచ్ బికాలనీ మీర్పేట్ డివిజన్ అధ్యక్షుడు పోలే పాక అంజయ్య,బొంగోని ఉమేష్ గౌడ్, దంతురి రాజు,పీజీ. సుదర్శన్,శ్రీకాంత్ రెడ్డి, ఎస్ వి.కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ఉదయ్ కిరణ్, పర్వతాలు, కోయగూర బాలరాజ్, మక్తల బాలరాజ్, జెమిలా బేగం, రోజా జ్యోతి,జోష్ విక్టర్, ఫాసుదిన్,వర్మ ,మహేష్, నాయక్, సురేష్ గౌడ్,నవీన్, జెమిని,శ్రీకాంత్ గుప్తా, సమ్మయ్య, వేణు, నిక్కీ, రమేష్, మల్లేష్, లాజూర్,అనిల్ గుప్తా,మహేందర్, హర్షరెడ్డి, శ్రవణ్ గౌడ్, నరేందర్, సంపత్, సాయితేజ, కోరుకుప్పల సురేష్, నరేందర్, రాజు, టిల్లు, సోనీ, నజ్మా, జానీ,శైలజ మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్ యుఐ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్సాలకు అడ్డాగా మారిన లయన్స్ వాకర్స్ క్లబ్







**క్లబ్బుల పేరిట అశ్లీల నృత్యాలు చట్ట విరుద్ధమైన పనులు..**

**కొంపల్లి,మార్చి20 (సూర్యరేఖ)** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి మండలంలోని దేవరయంజాల్ యందు 673 సర్వేనెంబర్ యందు ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ దేవాలయాల భూమియందు కొందరు అవినీతి అధికారుల అండదండలతో రాత్రికి రాత్రి నేలను చదును చేసి, బోరు వేయించి లయన్స్ వాకర్ క్లబ్ పేరిట ఒక సంస్థను స్థాపించి,మెంబర్ షిప్ల పేరుతో ఒక్కరి వద్ద నుండి 3 నుంచి 5 లక్షలు వసూలు చేశారు. ప్రారంభోత్సవానికి సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేసి అక్కడ పర్మిషన్ లేకుండా అక్రమంగా వేల మందితో మద్యం సేవింపచేసి,మహిళలతో అశీల్ల నృత్యాలు చేయిస్తూ విటులను ఆకర్షిస్తూ అన్ని చట్ట విరుద్ధమైన పనులు చేపిస్తున్నారు. ప్రభుత్వం,సంబంధిత అధికారులు ఈ లయన్స్ వాకర్ క్లబ్ నకు చట్ట విరుద్ధమైన పనులకు అడ్డుకట్ట వెయ్యకపోతే, రానున్న రోజుల్లో కొంపల్లి,యంజల్, షామీర్పేట్ ప్రాంతాల యందు విచ్చలవిడిగా యువతకు కూడా డ్రగ్స్ కూడా అలవాటు అయ్యే ప్రమాదం ఉన్నది. మొన్న మొదటి రోజే కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి,ఒక రెండు వేల మందితో జెన్వి ఫంక్షన్ హాల్ యందు విచ్చలవిడి మందు,విందు,అశీల్ల నృత్యాలు చిన్న పెద్ద తేడా లేకుండా అక్రమంగా నిర్వహించారు.ఇంత తంతు అనుమతులు లేకుండా జరుగుతూ ఉంటే పోలీస్,రెవెన్యూ,మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకొని కూర్చుంటూ వారి జేబులు నింపుకుంటూ, సమాజానికి హాని కలిగిస్తున్నారు.కనుక ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈలయన్స్ వాకర్స్ క్లబ్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి ఈ అక్రమ క్లబ్ కు అన్ని అనుమతులు నిరాకరించి,ఇక్కడ ప్రశాంతంగా ఉన్న దేవరయంజాల్ ప్రాంతాన్ని కాపాడగలరు.ఈ విధంగా సమాజంలో నాశనం చేస్తున్న లయన్స్ వాకర్స్ క్లబ్ల లాంటి వాటిని ప్రారంభంలోని తుంచి వేయాలని ఇక్కడ 3 మున్సిపాలిటీల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే యువత చెడ్డుదోవ పట్టడం చూస్తున్న ఈ సమాజమంతా ఈ విధమైన సాంస్కృతి మంచిది కాదు. కనుక ఈ దేవరయంజాల్ యందు అక్రమంగా వేలుస్తనునా లైన్స్ వాకర్స్ క్లబ్,ను నిషేధించగల రని ప్రజలు అధికారులను కోరుతున్నారు.ఇలా ప్రశాంతంగా ఉన్న ప్రాంతాలలో ఈ విధమైన అక్రమ క్లబ్బులు నిర్వహిస్తే ఆ యొక్క వ్యసనాలకు బలై యువత దొంగతనాలకు అలవాట్లు పడి (డ్రగ్స్) సేవిస్తూ అత్యాచారాలు జరిగే ప్రమాదాలు ఉన్నాయి. కనుక అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి సమాజన్ని కాపాడే ప్రయత్నాలు చేస్తే ప్రజలు హర్షిస్తారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## పాము కాటుతో మహిళ మృతి..



**రామయంపేట,మార్చి20 (సూర్యరేఖ)** బీడీలు చుడుతుండగా పాము కాటేయడంతో ఓ మహిళ మృతి చెందిన ఘటన రామాయంపేటలో చోటుచేసుకుంది.వివరాలకు వెళ్తే..మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని దుర్గమ్మ బస్తీకి చెందిన రుద్రోజు వడ్ల సుశీల (53)అద్దె గృహంలో నివసిస్తుంది.గురువారం రోజు మాదిరిగానే ఇంట్లో కూర్చొని బీడీలు చుడుతుండగా బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో స్పృహ తప్పి పడిపోయింది.దాంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి స్థానిక రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ఏర్పాట్లు పూర్తి..

**ఎంఈఓ యాదగిరి**



**నిజాంపేట,మార్చి20(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూలు శు క్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని,పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు.మండలంలో 1 సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి 144 విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు పరీక్షలు 9:30 నుండి 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ పోలీసు భద్రత మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు.విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాధికారి యాదగిరి సూచించారు.

## ప్రాథమిక పాఠశాలకు స్కూల్ బ్యాగుల పంపిణీ..



**నిజాంపేట,మార్చి20(సూర్యరేఖ)** మండలంలోని 22 ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల కు ఒకటవ తరగతికి విద్యార్థిని విద్యార్థులకు 232 స్కూల్ బ్యాగ్స్ ను గురువారం నిజాంపేట మండల విద్యాధికారి సాంగాని యాదగిరి,చేతుల మీదుగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్ఎం మహేందర్,శ్రీనివాస చారి,సాగరిక,సిఆర్ పి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై నాచారం కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ సమీక్ష సమావేశం..



**నాచారం,మార్చి 20 (సూర్యరేఖ)** రంజాన్ పండుగను పురస్కరించుకొని నాచారం డివిజన్లోని 9 మసీదుల వద్ద రంజాన్ మాసం పూర్తయ్యే వరకు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు.మసీదుల వద్ద ముస్లిం సోదరులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. గురువారం పారిశుద్ధ్య నిర్వహణపై నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎర్రగుంట లోని ఈద్గా,స్మశాన వాటికలు పండుగలోపు శు భ్రపరచాలని తెలియజేయడం జరిగింది.అదే కాకుండా కార్మికుల సేఫ్టీ కిట్టు ఇప్పటివరకు ఇవ్వలేదని తెలియజేయడంతో తొందరలో సేఫ్టీ కిట్టు అందజేయాలని సూచించడం జరిగింది.పర్మనెంట్ కార్మికులు ఎక్కడ పనిచేయడం లేదని వారు పని చేయని పక్షంలో వారిని వేరే ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, జవాన్లు,ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# పాఠశాల అదనపుగది,నూతన డ్రైనేజీ పనులను ప్రారంభించిన తాజా మాజీ ఎంపీపీ





**నిజాంపేట,మార్చి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం తాండ గ్రామంలో గురువారం మండల పరిషత్ ఎంపీటీసీ నిధులలో భాగంగా డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో డ్రైనేజీ లేనందున 2 లక్షల 44 వేల రూపాయల వ్యయంతో నూతన డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలకు అదనపు గది కొరకై భూమి పూజ చేపట్టామన్నారు. మండలాన్ని అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తున్న యంగ్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కల్పన,రవి నాయక్,దేవేందర్ నాయక్, శంకర్,విఠల్, దేవేందర్, రాములు, రవి, లక్ష్మి, పిట్లి,మణి, గంగి,బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు





## 10 తరగతి,ఇంటర్ విద్యార్థులకు రూ.5 వేలు ఫీజు చెల్లించిన గోనె శ్రీకాంత్

**ఉప్పల్,మార్చి 20 (సూర్యరేఖ)** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం పురస్కరించుకుని బిజెపి చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని అభిసాయి దత్త ఆశ్రమంలో చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేసి తదుపరి చిన్నారుల మధ్యలో కేక్ కట్ చేసి ఈటల రాజేందర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారుల పదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.5 ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ కి గోనె శ్రీకాంత్ విరాళంగా అందించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య,పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ,సుమన్ నాయక్, ఎక్కలదేవి నర్సింహ్మలు, వైద్యుల వినయ్ రెడ్డి పుట్ట బాలచందర్,సునీల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగి బస్టాండ్ లో 5 కొత్త బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి











**పరిగి,మార్చి20(సూర్యరేఖ)** పరిగి నియోజకవర్గంలో బస్సులు సరిపోక ప్రయాణికుల ఇబ్బందులు పడటంతో పరిగి నియోజకవర్గ ప్రజల,ప్రయాణికుల సౌలభ్యం కొరకు పరిగి బస్టాండ్ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పరిగి - షాద్నగర్ వరకు రెండు బస్సులు,పరిగి-మహబూబ్ నగర్ వరకు మరో రెండు బస్సులు,పరిగి-హైదరాబాద్ వరకు ఒక బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో ఎమ్మెల్యే నిధుల నుండి బస్ బెస్,టాయిలెట్స్,బస్టాండ్లో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని,ఇప్పటికే మొత్తం 17 బస్సులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల క్రితం 4 బస్సులను ప్రారంభించడం జరిగిందని, గురువారం ఐదు బస్సులను ప్రారంభించామని విన్నవించారు. మిగతా వాటిని కూడా తొందరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. వికారాబాద్ - పరిగి - కృష్ణా రైల్వే లైన్ సర్వే పూర్తయిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని,బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ది పొందుతారన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అని అన్నారు. అనంతరం పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు,కూల్కచెర్ల మండలంలో ప్రజలకు 29 కళ్యాణ,లక్ష్మి షాది ముభారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షుడు పార్థసారథి పంతులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఛైర్మన్ పరశు రాం రెడ్డి,ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షుడు లాల్ కృష్ణ ప్రసాద్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,వైస్ చైర్మన్ అయూబ్,పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్,దోమ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి పూడూరు మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,చౌడాపూర్ మండల్ అధ్యక్షుడు అశోక్,సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు మేతగా వరి పొలం..



**నిజాంపేట,మార్చి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో గ్రామానికి చెందిన కాస్తి రాజు,అతని రెండు ఎకరాల వరి పంట సాగు చేయడంతో సమయానికి నీళు లేకపోవడంతో అద్దెఎకరా వరి పొలాన్ని గొర్రెలకు మేతగా వదిలేశాడు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు పోయడం లేదని రైతు ఆవేదనకు గురయ్యాడు. ఎండాకాలం ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించేలా చూడాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## నాచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు..

**అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహాలకు పాలాభిషేకం..**



**ఉప్పల్,మార్చి 20 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేయడంతో బి.సి,లకు 42% శాతం రిజర్వేషన్లు పెంచడంతో నాచారం డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ గురువారం అంబేద్కర్,జ్యోతి రావు పూలే,ల విగ్రహానికి పాలాభిషేకం చేసి,మిఠాయి పంచి టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిఎస్.ప్రకాష్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...అసెంబ్లీలో బీసీ బిల్లు ఎస్సీ రిజర్వేషన్ బిల్లు అమలు కావడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో జి.క్రిష్ణా రెడ్డి,హెచ్.ఆర్ మోహన్,సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్,రామ్ రెడ్డి,ప్రేమ్ కుమార్, మహేష్ యాదవ్, సంతోష్ రెడ్డి,నూతనగంటి రాజు, సునీల్ రెడ్డి,సేవాదళ్ వేంకటేష్, నర్సింగ్ రావు, ఈసూఫ్ ఫిరోజ్,రామారావు,అబ్రామ్,అశోక్,పాషా,శంకర్ గౌడ్, రఘు, క్రుపాకర్, శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఉమ,లీలా,రజియ,భారతమ్మ, విజయ,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ఆదుకోవడంలో ముందు ఉండాలి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి 20 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చిలుకనగర్ డివిజన్ కుమ్మరి కుంటకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నిరుపేద కార్యకర్త విజయ కుమారునికి ఇంజనీరింగ్ చదువు నిమిత్తం ల్యాప్టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజలకు సేవ చేయాలని, మానవసేవే- మాధవసేవా అని,నిత్యం చిలుకానగర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజలకు సేవ చేసే గుణం మంచి మనసున్న నాయకుడని గుడి మధుసూధన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా రూరల్ నూతన అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌ని

**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ బీజేపీ నాయకులు**



**రాజేంద్రనగర్,మార్చి20(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నియమితులు కావడంతో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కానుందని రాజేంద్రనగర్ అసెంబ్లీ నాయకులు,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో బీజేపీ పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీల పట్ల నమ్మకం సన్నగిల్లుతుందని అన్నారు. ప్రజలు దగా పాలనను చూసి బీజేపీ నాయకత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్,జోగి రవి,డి.సత్యనారాయణ ముదిరాజ్,బొక్క బాల్ రెడ్డి,సాబాధ విజయ్ కుమార్,నారట్ల జగన్, కాకులారం కృష్ణ,నల్లింగ్ రమేష్,కే.కిరణ్ చారి,శంకర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం



**జేఏసీ మున్సిపల్ అధ్యక్షుడు వదిగల్ల బాబు**

**తుర్కయంజాల్,మార్చి20(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ జేఏసీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వదిగల్ల బాబు,ఉపాధ్యక్షులు మేతరి కుమార్ ఆధ్వర్యంలో వర్గీకరణ చట్టబద్ధత అయినా సందర్భంగా తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో గురువారం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర దళిత మోర్చా నాయకులు బచ్చిగళ్ళ రమేష్, మాదిగ జేఏసీ కన్వీనర్ కొండ్రు పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ నాయకులు కొంగర రవి, ఈ కార్యక్రమంలో పాల్గొని, అంబేద్కర్,జగ్జీవన్ రామ్, ల విగ్రహాలకు పూలమాలలు వేశారు.అనంతరం వర్గీకరణ సాధించిన ఉద్యమ నేత దళిత యోధుడు మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం నిర్వహించారు. బచ్చిగళ్ళ రమేష్ మాట్లాడుతూ...30 ఏళ్ల కల ,ఎన్నో అవమానాలు,ఎంతో మంది బలిదానం తర్వాత నేడు వర్గీకరణ సాధ్యమైనందుకు, దానికి చట్టబద్ధత కల్పించినందుకు,ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టుకు,ప్రధాని మోదీకి,తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం బాణాసంచాలు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మైలారం బాబు,స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొమ్మని దర్శన్,బీఎస్పీ నాయకులు జంతుక సైదులు,రంజిత్ కుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్, గోపాల్,మాదిగ జేఏసీ నాయకులు గుడ్ల దయాకర్, చెక్క మహేందర్,మేతర శ్రీకాంత్,చెక్క శ్రీకాంత్,కంతి యాదగిరి, చెక్క ధనరాజ్,చెక్క నవీన్,గుడ్ల వినోద్,కానాపురం మహేష్, మేతరి నవీన్,మేతరి అర్జున్,కొమ్మని వంశి చెక్క శివ,గణేష్ ,చెక్క బబ్లు,చెక్క లవ ,చెక్క శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు కట్టండి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడండి





**బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

**బెల్లంపల్లి,మార్చి 20 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో ఆస్తి పన్నును వసూలు చేసేందుకు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు,సిబ్బంది ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రజలను కోరారు. గురువారం మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ సిబ్బంది మున్సిపాలిటీ పరిధిలో తిరిగి ఇంటి పన్నులు వసూలు చేశారు.ఏళ్ల తరబడి ఇంటి పన్నులు చెల్లించకుండా బకాయిలు పడ్డ వారు వెంటనే పన్నులు చెల్లించాలన్నారు. మార్చి నెలాఖరులోగా 100% పన్నుల వసూలుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్వో ప్రవీణ్, వార్డు ఆఫీసర్స్ రవి, రాజేశ్వరి, బిల్ కలెక్టర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చొరవతో డబుల్ బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు అందజేత







**రాజేంద్రనగర్,మార్చి 20** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందించేందుకు చొరవ తీసుకుంటున్నట్లు శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందించి వారి కళ్లల్లో సంతోషాన్ని చూడటం తనకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు.శంషాబాద్ మండలంలోని హమిదుల్లానగర్,బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోన్ కిస్మత్పూర్ లో నిర్మాణం పూర్తై లబ్ధిదారుల కేటాయింపు జరిగినా నేటికీ వారికి ఇండ్లకు సంబంధించిన పట్టాలు జారీ చేయలేదు.దీంతో వారు స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ దృష్టికి సమస్యను తీసుకురావడంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి వారి డబుల్ బెడ్ రూం ఇండ్లకు సంబంధించి హమీదుల్లానగర్లోని 20 మందికి,కిస్మత్ పూర్ లోని 49 మందికి లబ్ధిదారులకు పట్టాలు,వారి ఇంటి తాళాలు జారీ చేయించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ. ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని,ఎమ్మెల్యే పుణ్యమాని తమకు సొంత ఇంటిలోకి ప్రవేశిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ మేరకు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో మాట్లాడి వారి సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, శంషాబాద్, గండిపేట్ మండలాల తహశీల్దార్లు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**శివంపేట,మార్చి 20 (సూర్యరేఖ)**శివంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్,తెలంగాణ టీపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపోతం చేసేందుకు కార్యచరణను గురించి చర్చించడం జరిగింది.

## శివంపేట మండలంలో నాలుగు పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు కేంద్రాలు..



**శివంపేట,మార్చి20 (సూర్యరేఖ)**శివంపేట మండలంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు నాలుగు సెంటర్లు కేటాయించడం జరిగింది. ఇందులో జడ్.పి.హెచ్.ఎస్ శివంపేట్, చెంది,దొంతి, గోమారం కలవు.ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే మొత్తం విద్యార్థులు 514 ప్రభుత్వ విద్యార్థులు,10 మంది ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు హాజరవుతున్నారు.( బాలురు 262, బాలికలు 252 కలరు) ప్రైవేట్ విద్యార్థులు 10 మంది బాలురు హాజరవుతున్నారు.పరీక్షకు హాజరై విద్యార్థులు పరీక్షా సెంటర్ కి ఒక గంట ముందు చేరేటట్టు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సూచించారు.పరీక్ష కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎంఈఓ తెలియజేశారు.

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి బిజెపి నాయకులు



**శంకర్‌పల్లి,మార్చి 20(సూర్యరేఖ)** మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మ దినం సందర్భంగా గురువారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండల,మున్సిపల్ బిజెపి నాయకులు నగరంలోని ఆయన నివాసానికి వెళ్ళి,పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్,జిల్లా దిశా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్,జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా,మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, ప్రతాపరెడ్డి,గాజులగూడం నర్సింలు,గాలయ్య, శ్రీకాంత్,హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## - అల్ ది బెస్ట్..

- ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయండి..
- మెదక్ జిల్లాకు మంచి పేరు తేవాలి..
- ఉపాధ్యాయుల కృషిని ,మీ అమ్మ నాన్నల ఆశయాలు నెరవేర్చండి..
- "పది" ఫలితాల్లో అగ్రస్థానాన్ని నిలబెట్టాలి..
- 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు శుభాశీస్సులు..
- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తాజా మాజీ సర్పంచ్



**కొల్చారం,మార్చి20 (సూర్యరేఖ)** నేటి నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా..మీరు కూడా కష్ట పడి చదివారు.మీ కష్టం వృధా కాదు,మీ భవిష్యత్తు పునాది.పదవ తరగతే అని ఇష్టపడి ఆత్మవిశ్వాసం తో పరీక్షలు రాయండి.ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లా100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.మీ అమ్మ,నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.మీరు విజేతలుగా నిలవాలని నా మనసారా కోరుకుంటున్నాను.వాటికి మీ నుంచి,మీ తల్లిదండ్రుల నుంచి మీరు మంచి ఉత్తీర్ణత మంచి మార్కులు సాధించిన వారికి బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచింది.గతంలో ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి.మీరంతా ఏకాగ్రతతో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాశీస్సులు తెలిపారు.

# ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత

**మందమర్రి,మార్చి 20(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యేకాలనీ ప్రాంతానికి చెందిన అల్లాకొండ కుమార్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఆయన కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.కుమార్ కు భార్య కళ ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులు ఉన్నారు. కుమార్ మరణించడంతో వారి కుటుంబం పరిస్థితులు దయానీయకంగా మారాయి. వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకొని ఆ కుటుంబానికి ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందజేసి మానవీయతను చేతల్లో చూపించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు కూడా మానవత్వంతో ఇలాంటి వారికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని వారు కోరారు.ఇప్పటివరకు దాతల సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడే వారికి ఎండాకాలంలో చలివేంద్రం అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ఆదరించు సేవా సమితికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఋణపడి



ఉంటామని, వారు సకల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి,వరద రాబర్ట్,శ్రీపతి రమేష్,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా 42 వ వార్షికోత్సవ వేడుకలు..





**రాజేంద్రనగర్,మార్చి20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ లో 42 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ విభాగ్ రంగారెడ్డి డిస్టిక్ పాఠశాల ప్రెసిడెంట్ ఎస్.అమరేందర్,రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ చల్లా వివేకానంద రెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...సరస్వతి శిశు మందిర్ గత 42 సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు,డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ కె.లింగయ్య,పర్వతనేని యుగంధర్ రెడ్డి,కాసోజు భూషణ్, విభాగ్ శైక్షనిక ప్రముఖులు పాఠశాల సమితి,కమిటీ ప్రెసిడెంట్,కార్య దర్శి,ఇతర సభ్యులు, గ్రామ పెద్దలు,పాఠశాల ప్రధానాచార్యులు ఆచార్య బృందం, పాఠశాల పోషకులు పాల్గొన్నారు.అనంతరం సాంస్కృతిక, విద్యాపరమైన,కళాత్మక అంశాలు ప్రదర్శించారు.

# సీఎం రేవంత్ రెడ్డి,మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు క్షీరాభిషేకం





**పాల్గొన్న రాజేంద్రనగర్ సర్కిల్ ఎమ్మార్పీఎస్,జై భీమ్ జైరామ్ జయంతోత్సవ కమిటీ**

**రాజేంద్రనగర్,మార్చి20** ఏళ్ల తరబడి ఎదురుచూసిన నిరీక్షణకు తెరపడిందని,మందకృష్ణ మాదిగ పోరాటానికి ఫలితం దక్కిందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వనం నర్సింహా మాదిగ,జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం మాదిగలు అన్నారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.దీంతో పాటు మాదిగ డప్పుల దరువులతో టపాకాయల మోతతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల సుధీర్ఘమైన ఉద్యమ పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఏబీసీ వర్గీకరణగా మొట్టమొదట చట్టం చేయడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు.ఈ మేరకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మందకృష్ణ మాదిగలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు క్యాసారం శంకర్ రావు మాదిగ,తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల ఉపాధ్యక్షుడు పోతురాజు యాదయ్య మాదిగ,నాన్నగారి రామ్ చందర్ మాదిగ,గద్దం సామెల్ మాదిగ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాల్ రాజ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు నత్తి ధనుంజయ్,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,జయంతి ఉత్సవాల సలహాదారు కనకమామిడి జంగయ్య,ప్రేమావతి పేట్ గ్రామ జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజ్ కుమార్,వెంకటేశ్వర కాలనీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అవునూరి బాబురావు,భవాని కాలనీ,ప్రేమావతి పేట్ సంఘం మాజీ అధ్యక్షులు గోల్కొండ యాదయ్య,జయంతుల ఉత్సవాల మాజీ అధ్యక్షులు పచ్చ నర్సింగ్ రావు,వీర్లపల్లి నవీన్ మాదిగ,మంగళారం శ్రీనివాస్ మాదిగ,కె.చెన్నయ్య,ప్రితం రాజ్ మాదిగ,సికెందర్ మాదిగ, మల్లేష్ మాదిగ,ఎడ్లకాడి చంద్రశేకర్ మాదిగ,బర్ల సుమన్ మాదిగ,కవ్వగూడెం జనార్దన్ మాదిగ,కవ్వగూడెం గౌతమ్ మాదిగ,కమల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం..కేసు నమోదు



**బెల్లంపల్లి,మార్చి20 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన గురువారం వెలుగుచూసింది.పోలీసుల కథనం మేరకు.. మైలారం గ్రామానికి చెందిన కంపేల మానస, నగేష్(22)దంపతులు గురువారం సాయంత్రం 3 గంటలకు తన ఇంటి నుంచి బ్యాంక్ పని మీద నెన్నేలకు వెళ్తున్న అని ఇంట్లో చెప్పి వెళ్ళింది. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాలేదు.ఫోన్ చేసిన ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో భర్త నగేష్ ఆమె తల్లిదండ్రులకు,బంధువులు,తెలిసిన వారి ఇళ్లల్లో వెతికారు.ఆమె ఆచూకీ తెలియలేదు.ఆమె తల్లి పాకల స్వరూప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు కింద నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.


## బోరు విషయంలో గొడవలు కొడవళ్ళు, కర్రలతో దాడి..



**శివంపేట,మార్చి20 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో దయాధుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది అన్నదమ్ములైన బాలయ్య,బిక్షపతి కుటుంబాల మధ్య ఇంటి ముందు బోర్ వేసే విషయంలో ఘర్షణ జరగగా బిక్షపతి కుమారులు బాలయ్య ఇంటిపైన కొడవళ్ళు కర్రలతో దాడి చేశారు.దారిలో బాలయ్య కుమారులు నరసింహులు,యాదగిరి,అంజమ్మ,లతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు వీరిని గాంధీ ఆసుపత్రికి తరలించారు.దాడికి పాల్పడిన వారిని పోలీసులు రిమాండ్ చేసి మెదక్ కోర్టుకి తరలించారు.

## మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలి..

**రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,మార్చి 20** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.గురువారం ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తోకల శ్రీనివాస్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం,డివిజన్ నుంచి భారీ ఎత్తున తరలివెళ్లి ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఈటెల రాజేందర్ నిరంతరం ప్రజల సంక్షేమం,అభివృద్ధికి పని చేస్తున్నారని కొనియాడారు.ఆయన నిండు నూరేళ్లు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ శాఖ అండ

**ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి,మార్చి20 (సూర్య రేఖ)** విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ రవికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కానిస్టేబుల్ రవికుమార్ ను కోల్పోవడం డిపార్ట్మెంట్ కు తీరని లోటని ఎస్పీ అన్నారు.విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన రవి మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.అనంతరం రవికుమార్ కు సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ రవికుమార్ కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎల్లప్పుడూ పోలీసు వ్యవస్థ తమ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ రవికుమార్ కు పోలీసు లాంఛనాలతో అంతక్రియలు నిర్వహించారు.



## అద్భుతమైన ప్రాంతం.. అలా చూసి నిరుత్సాహానికి గురయ్యా: రాజమౌళి


దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో జరిగింది. అక్కడ మొదటి షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్రబృందం ప్యాకప్ చెప్పేసింది. దీంతో మూవీ టీమ్ అంతా తమ లోకేషన్ నుంచి తిరుగుపయనమయ్యారు. ప్రియాంక చోప్రా తాను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా తీసిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. తాజాగా ఎస్ఎస్ రాజమౌళి ఈ మూవీ షూటింగ్ లోకేషన్ సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒడిశాలోని అత్యంత ఎత్తైన, అద్భుతమైన శిఖరం డియోమాలికి ట్రెక్కింగ్ చేసినట్లు వెల్లడించారు. పైనుంచి చూస్తే అత్యంత ఉల్లాసభరితంగా అనిపించిందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఆ పర్వతంపై పర్యాటకులు చెత్త చెదారం ?అలాగే ఉంచడం చూసి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. ఇటువంటి సహజమైన అద్భుతమైన ప్రాంతాలను ఎంతో బాగా చూసోకోవాలి.. ఒక ఒక్కరూ పౌరుడు బాధ్యతగా తీసుకుంటే చాలా పెద్ద మార్పు వస్తుంది... ప్రతి సందర్శకుడు ఇలాంటి ఆహ్లాదకరమైన స్థలాలను రక్షించడంలో సహాయపడటానికి  మీ వ్యర్థాలను  తిరిగి మీరే తీసుకువెళ్లాలని రాజమౌళి సూచించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అద్భుతమైన ప్రాంతం.. అలా చూసి నిరుత్సాహానికి గురయ్యా

దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 మూవీతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో జరిగింది. అక్కడ మొదటి షెడ్యూల్ పూర్తి కావడంతో చిత్రబృందం ప్యాకప్ చెప్పేసింది. దీంతో మూవీ టీమ్ అంతా తమ లోకేషన్ నుంచి తిరుగుపయనమయ్యారు. ప్రియాంక చోప్రా తాను ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తుండగా తీసిన ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. తాజాగా ఎస్ఎస్ రాజమౌళి ఈ మూవీ షూటింగ్ లోకేషన్ సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఒడిశాలోని అత్యంత ఎత్తైన, అద్భుతమైన శిఖరం డియోమాలికి ట్రెక్కింగ్ చేసినట్లు వెల్లడించారు. పైనుంచి చూస్తే అత్యంత ఉల్లాసభరితంగా అనిపించిందని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఆ పర్వతంపై పర్యాటకులు చెత్త చెదారం ?అలాగే ఉంచడం చూసి నిరుత్సాహానికి గురైనట్లు తెలిపారు. ఇటువంటి సహజమైన అద్భుతమైన ప్రాంతాలను ఎంతో బాగా చూసోకోవాలి.. ఒక ఒక్కరూ పౌరుడు బాధ్యతగా తీసుకుంటే చాలా పెద్ద మార్పు వస్తుంది... ప్రతి సందర్శకుడు ఇలాంటి ఆహ్లాదకరమైన స్థలాలను రక్షించడంలో సహాయపడటానికి  మీ వ్యర్థాలను  తిరిగి మీరే తీసుకువెళ్లాలని రాజమౌళి సూచించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## చట్ట ప్రకారమే బెట్టింగ్ యాప్‌కి ప్రమోషన్.. వివరణ ఇచ్చిన విజయ్ దేవరకొండ టీమ్..!



బెట్టింగ్ యాప్స్ కేసు అంశంపై టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ టీమ్ వివరణ ఇచ్చింది. చట్టం ప్రకారం అనుమతి ఉన్న గేమ్స్‌కి మాత్రమే విజయ్ ప్రచారం చేశారని టీమ్ పేర్కొంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కే విజయ్ ప్రకటనలు చేశారని పేర్కొంది.అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ ప్రచారకర్తగా పని చేశారని తెలిపింది. అనుమతి ఉన్న ఏ23 సంస్థకు విజయ్ ప్రచారకర్తగా పని చేశారని, రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని సుప్రీంకోర్టు పలుసార్లు చెప్పినట్లుగా పేర్కొంది. ఏ 23 సంస్థతో విజయ్ ఒప్పందం గతేడాది ముగిసిందని విజయ్ దేవరకొండ టీమ్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆ సంస్థతో విజయ్‌కి ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న వార్తలో ఎలాంటి నిజం లేదని.. నటుడు ఇల్లీగల్‌గా పని చేస్తున్న ఏ సంస్థకు ప్రచారకర్తగా పనిచేయలేదని వివరణ ఇచ్చింది. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న పలువురు నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లపై పోలీసులు దృష్టి పెట్టారు. ఇప్పటికే 25 మందిపై కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారని.. వాటి కారణంగా యువత తీవ్రంగా నష్టపోతున్నారంటూ మియాపూర్‌కు చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. బెట్టింగ్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సైతం సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత, రీతూచౌదరి, శ్యామల కేసులు నమోదు చేశారు. ఇందులో విచారణకు హాజరుకావాలంటూ పలువురికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే గురువారం టాలీవుడ్‌కు చెందిన నటీనటులు రాణా దగ్గుబాటి, మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, అనన్య నాగళ్లతో పాటు యాంకర్ శ్రీముఖికి సైతం నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండ టీమ్ వివరణ ఇచ్చింది.



## బ్లాక్ బస్టర్‌కి కేరాఫ్ అడ్రెస్‌గా మారిన నాని..

టాలీవుడ్ హీరో నాని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాడు.కష్టాన్ని నమ్ముకొని టాప్ హీరోగా ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌తో అతని కెరీర్ మొదలు కాగా ఇప్పుడు టాప్ హీరోలలో ఒకరిగా, సక్సెస్ ఫుల్ నిర్మాతగా కూడా మంచి పేరు తెచ్చుకున్నాడు నాని. సహజ నటనతో నేచురల్ స్టార్ అనే బిరుదుని కూడా దక్కించుకున్నాడు. ఇక నిర్మాతగా మంచి కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ అలరిస్తున్నాడు. నాని సినిమాలు సూపర్ హిట్ కాకపోయిన ఫ్లాప్ అయితే కావు. కనీసం ఎబోవ్ యావరేజ్ అయిన నడుస్తుంది. గత కొన్నేళ్లుగా నాని సినీ రంగంలో చేసిన ప్రయోగాలు, తీసుకున్న నిర్ణయాలు పరిశీలిస్తే అతని టాలెంట్ ఏ పాటిదో అర్థమవుతుంది. ఓ స్టార్ హీరోగా భారీ మార్కెట్ కలిగి ఉండే నాని, మాస్ యాక్షన్ సినిమాలకు పరిమితం కాకుండా, విభిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకు వెళుతున్నాడు. 'దసరా' లాంటి గ్రామీణ యాక్షన్ డ్రామా తీసిన నాని , వెంటనే 'హాయ్ నాన్న' లాంటి హృదయాన్ని తాకే కుటుంబ కథా చిత్రం చేశాడు. నిర్మాతగా ఇండస్ట్రీకి కొత్త వారిని పరిచయం చేస్తూ మంచి సక్సెస్‌లు అందుకుంటున్నాడు. 'అ!'తో ప్రశాంత్ వర్మను, 'జర్సీ'తో గౌతమ్ తిన్ననూరిని, 'శ్యామ్ సింగరాయ్'తో రాహుల్ సాంకృత్యాయన్‌ను, 'దసరా'తో శ్రీకాంత్ ఒదేలాను, 'హాయ్ నాన్న'తో షౌర్యువ్ వంటి దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేసిన ఘనత నానిదే. తాజాగా కోర్ట్ అనే సినిమాతో రామ్ జగదీష్ అనే డైరెక్టర్‌ని పరిచయం చేశాడు నాని.అతనిపై నాని పెట్టుకున్న అంచనాలు వమ్ము కాలేదు. సినిమా సూపర్ హిట్ అయింది. గతంలో ఎన్నో కోర్ట్ డ్రామాలు వచ్చాయి కాని నాని నిర్మించిన కోర్ట్ మాత్రం ఎమోషనల్‌గా ప్రేక్షకులని ఎంతగానో కదిలించింది. నాని ప్రత్యేకత ఏమిటంటే, కేవలం తన మార్కెట్‌ను మెయింటైన్ పెంచుకోవడం కాకుండా ఇండస్ట్రీకి కొత్త దర్శకులని పరిచయం చేస్తున్నాడు. 'నాని నమ్మితే ఓ సినిమా హిట్ అవ్వగలదు' , 'నాని వెంట ఉంటే చిన్న సినిమా కూడా బ్లాక్‌బస్టర్' అనే నమ్మకం సినీ ప్రేక్షకులకి వచ్చేసింది. ఇక నాని రానున్న రోజుల్లో ఇంకెంత మంది కొత్త దర్శకులని ఇండస్ట్రీకి పరిచయం చేస్తాడో, ఎలాంటి భిన్నమైన కథలని ప్రేక్షకుల ముందుకు తెస్తాడో చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,